# పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

ములుగు టౌన్, అక్టోబర్ 13 : జిల్లాలో పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో పత్తి కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్న సందర్భంగా కొనుగోలుదారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. మిల్లుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తూనికల అధికారులు ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేయాలన్నారు. రైతులు తమ ఆధార్ అనుసంధానం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సుచిత్ర, జిల్లా వ్యవసాయ శాఖ, తూనికల కొలతల శాఖాధికారి, జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## 'స్థానిక ఎన్నికలు నిర్వహించేదాక ఓటెయ్యం'

మంగపేట, అక్టోబర్13: మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేదాకా ఏ ఎన్నికల్లో ఓటు వేసేది లేదని ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. చుంచుపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడారు. మంగపేట ఏజన్సీ ప్రాంతమని హైకోర్టు తీర్పు వెలువరించినా ఇక్కడ వైన్ షాపుల టెండర్లు జరుపలేదని, స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన చేయలేదన్నారు. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేంత వరకు తాము ఏఎన్నికలోనూ ఓటు వేయబోమన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్‌కుమార్, జిల్లా నాయకుడు ఎన్ లక్ష్మణ్‌రావు, ఆదివాసీ సేన నాయకుడు పీ ఆదినారాయణ, చాద మల్లయ్య, పోడెం నాగేశ్, ముత్యాలరావు, కొమరం సారయ్య, బాలయ్య, అయ్యోరి యానయ్య పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

## డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా చిన్న

ఏటూరునాగరం, అక్టోబర్ 13 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జే చిన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ప్రిన్సిపాల్ రాములు తొర్రూరుకు బదిలీ అయ్యారు. ప్రిన్సిపాల్ చిన్న మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌కు వైస్ ప్రిన్సిపాల్ రవీందర్‌రావు, అధ్యాపకులు ఘన్ సింగ్, యూ స్వామి, ఏవో ఎం ఉమారాణి, బీ రేణుక, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ములుగు రూరల్, అక్టోబర్ 13 : ములుగులోని 132/33కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనుల కోసం ములుగు, వెంకటాపూర్ మండలాల సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు డీఈ నాగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు శ్రీనివాస్

## ప్రతి కార్యకర్త అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి

ఏటూరునాగారం, అక్టోబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ఎన్నికలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో మండలాల అధ్యక్షులు సునీల్‌కుమార్, కే లక్ష్మీనారాయణ, సుబ్బుల సమ్మయ్య, నాయకులు పచ్చ శేషగిరిరావు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, కోనేరు నగేశ్, కూనూరు మహేశ్, లలితమ్మ, కుమ్మరి చంద్రబాబు, ఖాజాపాషా, కావిరి చిన్ని కృష్ణ, అల్లి శ్రీనివాస్,ఎగ్గడి కోటయ్య, కే శ్రీనివాస్, చావ భాస్కర్, గండపెల్లి నర్సయ్య, మల్లెల మూర్తి, ఆలం సంతోష్, ఎంపీటీసీ కోట నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డీపీఎంవో సాంబయ్య

## కుష్టువ్యాధి నిర్మూలనకు జాగ్రత్తలు పాటించాలి

వెంకటాపూర్, అక్టోబర్13 : కుష్టువ్యాధి నిర్మూలనకు జాగ్రత్తలు పాటించాలని డీపీఎంవో సాంబయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు కుష్టువ్యాధి బాధితులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, ఏఎన్‌ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశ వర్కర్లు మాధవి, సౌజన్య, సరోజన, శోభ, ఇందిరా, కవిత, సంపూర్ణ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో నాగజ్యోతి, సతీష్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

ములుగు రూరల్, అక్టోబర్13 : ములుగు నియోజకవర్గంలోని ఏటూరునాగారం మండలం దొడ్ల, కొత్తూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ములుగులో జరిగిన కార్యక్రమంలో నాగజ్యోతితో పాటు రెడ్కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో సబ్కా భరత్, మాడాది సమ్మయ్య, శ్యాముల శాంబు, పూనెం సాంబయ్య, సోయం మహేశ్, సోమయ్య, తాటి నారాయణ తదితరులు ఉన్నారు.

## వారసత్వ భూముల పట్టాలు ఇప్పించాలి

ములుగు,అక్టోబర్13(నమస్తే తెలంగాణ) : ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంత రైతుల వారసత్వ భూములకు పట్టాలు ఇప్పించాలని జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగులో పర్యటిస్తున్న నాగజ్యోతిని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన రైతు మౌలానా ఆధ్వర్యంలో పలువురు రైతులు కలిసి సమస్యపై వినతిపత్రం అందించారు. సమస్యను పరిష్కరిస్తామని నాగజ్యోతి హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

మంగపేట, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ద్వితీయ సవంత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు వై రేణుకాదేవి, జ్యోతిర్మయి, మండల సంతోష్ కుమార్, ఎం లక్ష్మణ, పాగి అనిల్‌కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, ఎం చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన, లైబ్రేరియన్ రహమాన్, ఆఫీస్ సబార్డినేట్ లక్ష్మి పాల్గొన్నారు.

## వర్షంతో తెగిన విద్యుత్ వైర్లు

ఏటూరునాగారం, అక్టోబర్ 13 : మండల కేంద్రంలో శుక్రవారం గాలిదుమారంతో వర్షం కురిసింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. వై జంక్షన్ వద్ద వచ్చిన భారీ గాలికి ఇండ్ల పైకప్పు రేకుల కిందపడి పోయాయి. వివిధ షాపుల ఎదుట ఉన్న నేమ్ బోర్డులు కింద పడ్డాయి. రోడ్లపై చెట్లు కూలిపోవడంతో రవాణాకు ఆటంకం ఏర్పడింది. చాలా రోజుల తర్వాత వర్షం రావడంతో వాతావరణం చల్లబడింది.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

వాజేడు, అక్టోబర్ 13 : ఇటీవల మండలంలో మావోయిస్టుల కదలికలు పెరిగిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఇందులో భాగంగా పూసూరు గోదావరి బ్రిడ్జి సమీపంలో హైవేపై శుక్రవారం రాత్రి వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించి, సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**డీఎస్పీ రవీందర్**

వెంకటాపూర్, అక్టోబర్ 13 : ఎన్నికల నిబంధనలు పాటించాలని డీఎస్పీ రవీందర్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం డీఎస్పీ వివిధ పార్టీల నాయకులతో విడివిడిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్ కుమార్, ఎస్సై చల్ల రాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్

# యువజన విభాగం అధ్యక్షుల నియామకం

ములుగురూరల్, అక్టోబర్13 : ములుగు నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన వారికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు నియామక పత్రాలను శుక్రవారం అందించారు. జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తాడ్వాయి మండల యూత్ అధ్యక్షుడిగా కోట సురేశ్, ఏటూరునాగారం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా పర్వతాల రమేశ్, గోవిందరావుపేట యువజన విభాగం అధ్యక్షుడిగా జన్ను రాంబాబు, కొత్తగూడ యువజన విభాగం అధ్యక్షుడిగా గుగులోత్ సురేశ్‌నాయక్, గంగారం యువజన విభాగం అధ్యక్షుడిగా యాప కిరణ్, కన్నాయిగూడెం యువజన విభాగం అధ్యక్షుడిగా నరెడ్ల అశోక్, మల్లంపల్లి యువజన విభాగం అధ్యక్షుడిగా మొర్రి రాజూయాదవ్‌లకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేశ్, నాయకులు సురేశ్‌నాయక్, రాజ్‌కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.



యువజన విభాగం అధ్యక్షులకు నియామక పత్రాలను అందిస్తున్న లక్ష్మణ్‌రావు